ఆదాయ పన్ను శాఖ

సమర్పిస్తున్నది

# మోటూ పత్లూ మరియు


# అభివృద్ధి చెందిన భారతదేశం






మీరు చెల్లించే పన్ను
జాతి అభివృద్ధికి
సహాయపడే మ్యాజిక్
అవుతుంది.


# మన అద్భుతమైన భారత దేశాన్ని ఆవిష్కరిస్తున్నది


డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ (PR, P&P), మయూర్ భవన్, న్యూఢిల్లీ వారి ద్వారా రూపొందించబడినది.













ఇక్కడ మనం పన్నులు చెల్లిస్తూ తీరిక లేకుండా ఉన్నాము. మనం ప్రయాణించేది ఎప్పుడు?
పన్నులు చెల్లించడం చాలా ముఖ్యం మరియు అందుకే భారతదేశం పురోగమిస్తున్నది....
ఓ ట్యాక్స్ పరీ, మీరు ఇప్పుడు కొత్తగా ఏ పన్ను విధించబోతున్నారు?
మేము మా రిటర్న్స్ దాఖలు చేశాము.. దయచేసి తరువాతి సంవత్సరం రండి... బు హు హు
హా హా హా... ఓ లేదు లేదు... నన్ను తప్పుగా అర్థం చేసుకోవద్దు. నేను మీకు భారతదేశాన్ని చూపించడానికి వచ్చాను. పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడానికి మరియు ఇతర మౌళిక వసతుల ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం పన్నులను ఎలా ఉపయోగిస్తుందో నేను మీకు చూపిస్తాను. మీరు ఈ ప్రదేశాలను చూసినప్పుడు మీరు విదేశాలను గురించి మరిచిపోతారు & ఖచ్చితంగా మీరు “సారే జహా సె అచ్చా హిందుస్తాన్ హమారా” అని అంటారు

















## స్టాచ్యూ ఆఫ్ యూనిటీ

స్టాచ్యూ ఆఫ్ యూనిటీ అనేది భారతదేశ మొదటి ఉప ప్రధాని మరియు హోం మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ కు నివాళి. ఇది 182 మీటర్ల ఎత్తులో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనది మరియు ఇది నర్మదా నది తీరాన సర్దార్ సరోవర్ డ్యామ్ పక్కన ఏర్పాటు చేయబడినది. ఈ విగ్రహాన్ని 31 అక్టోబర్ 2018 రోజున మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ద్వారా ప్రారంభించబడినది.


నిజానికి ట్యాక్స్ పరీ... మన దేశం నిజంగా అభివృద్ధి చెందినది


మన దేశంలోనే చూడటానికి చాలా ఉన్నప్పుడు, మనం విదేశాలకు ఎందుకు వెళ్లాలి?


ఆగండి, చూడాల్సినవి ఇంకా చాలా ఉన్నాయి... ఇది రాజస్థాన్ లోని భాడ్లా సోలార్ పార్క్, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్క్ మరియు మన దేశానికి గర్వకారణం
భాడ్లా సోలార్ పార్క్
భాడ్లా సోలార్ పార్క్ రాజస్థాన్ లోని జోధ్‌పూర్ జిల్లాలో ఉన్న ప్రపంచంలోని అతిపెద్ద సోలార్ పార్క్. ఇది 2245 మెగావాట్స్ సామర్థ్యం గలది. 14,000 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ పార్క్ సౌర విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న 900 కంపెనీలను కలిగి ఉంది.





## అటల్ సొరంగ మార్గం

ఇది పీర్ పంజల్ వద్ద ఉంది, అటల్ సొరంగ మార్గం అనేది ప్రపంచంలోనే అత్యంత పొడవైన, 10,000లకు పైగా అడుగుల పొడవు గల సొరంగ మార్గం. ఇది 9.02 కిలోమీటర్ల పొడవు గలది. మన మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి పేరు దీనికి పెట్టడం జరిగింది. ఈ ప్రఖ్యాత సొరంగ మార్గం ఒక ఇంజనీరింగ్ అద్భుతం.




ఇప్పుడు మనం ఉత్తరప్రదేశ్ లోని, పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే అనే భారతదేశంలోని అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్ వే వద్ద ఉన్నాము. ఇది కూడా మీరు చెల్లించిన పన్నుల ఫలితమే.
వావ్.. ఇది అద్భుతంగా ఉంది...
పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే
పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే, 340.8 కిలోమీటర్ల పొడవు గల భారతదేశంలోని అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే. ఈ ఎక్స్‌ప్రెస్‌వే వైమానిక దళానికి చెందిన విమానాలు మరియు భారీ కార్గో-ఆధారిత విమానాలు ల్యాండ్ అవడానికి వీలుండే 3.2 కిలోమీటర్ల ఎయిర్‌స్ట్రిప్ ను కూడా కలిగి ఉంది.
వావ్. వావ్. వావ్....




## బోగిబీల్ వంతెన

ఇది భారతదేశం యొక్క తూర్పు రాష్ట్రం అయిన అస్సాంలో బ్రహ్మపుత్ర నదిపై ఉన్న, రైలు మరియు రహదారి గల ఆసియాలోనే అత్యంత పొడవైన వంతెన. ఈ వంతెన అస్సాంలోని ధేమాజీ మరియు దిబ్రూఘడ్ జిల్లాలను కలుపుతుంది. 4.94 కిలోమీటర్ల పొడవు గల ఈ వంతెనను 'సుపరిపాలన దినోత్సవం' సందర్భంగా 2018 డిసెంబర్ 25వ తేదీన దీనిని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రారంభించారు.





## వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు

ఇది భారతదేశంలో 5వ మరియు దక్షిణ భారతదేశం యొక్క మొదటి వందే భారత్ రైలు, ఇది చెన్నై (తమిళనాడు) మరియు మైసూరు (కర్ణాటక) లను కలుపుతూ 497 కిలోమీటర్ల దూరాన్ని 6 గంటల 30 నిమిషాల్లో పూర్తి చేస్తుంది. ఈ రైలు వారంలో 6 రోజులు నడుస్తుంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ 2022 నవంబర్ 11న జెండా ఊపి ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించారు





## హెచ్ఎఎల్ తేజస్

'తేజస్' భారతదేశంలో అభివృద్ధి చేయబడిన యుద్ధవిమానం. ఇది భారతదేశం యొక్క మొట్టమొదటి తేలికపాటి యుద్ధ విమానం. దీనికి అప్పటి ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఈ పేరు పెట్టారు. తేజస్ ను ప్రవేశపెట్టిన తరువాత, భారతదేశం యొక్క వైమానిక రక్షణ మరింత బలోపేతమైనది.


ట్యాక్స్ ప్యారీ మోటూ పత్లూకు భారతదేశ పర్యటన చేయించారు మరియు వారిని తిరిగి ఇంటి వద్ద దిగబెట్టారు.
ఒకవేళ పన్ను చెల్లించే ప్రతి పౌరుడు సక్రమంగా పన్నులు చెల్లిస్తే, అమృత్ కాలంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది.
ట్యాక్స్ ప్యారీ మీకు ధన్యవాదాలు. మీరు మమ్మల్ని కొత్త భారతదేశ పర్యటనకు తీసుకెళ్లడం మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరి ప్రయత్నం ద్వారా దేశం ఎలా పురోగమిస్తుందో కూడా వివరంగా చెప్పారు.
ఇప్పుడు మేము సగర్వంగా చెప్పగలము, "సారే జహా సె అచ్చా హిందుస్తాన్ హమారా"
శుభం

# చిట్టడవి (మేజ్)

మోటూ తన మార్గాన్ని కనుక్కోవడానికి సాయం చేయండి.






# చిత్రానికి రంగులు వేయండి





# ఇతర ఎడిషన్స్

ఈ కామిక్ లో ఆదాయ పన్ను శాఖ అధికారులు మరియు ఉద్యోగులు తమ బాధ్యతలు ఎలా నిర్వర్తిస్తారో మేము మీకు చూపుతాము.



Azadi Ka Amrit Mahotsav

G20 भारत 2023 INDIA

